
# ఎస్ఐ సస్పెన్షన్

## ఉత్తర్వులు జారీ చేసిన సిపి అంబర్ కిషోర్ ఝా

4 లో



నేటి దినపత్రిక
సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 28 । ఫిబ్రవరి । 2024 । పేజీలు : 10



### ఇంటర్ పరీక్షలు నేటి నుంచే

### నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు

# బెస్టాఫ్ లక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: ఇంటర్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి 8.30 గంటల నుంచే అనుమతిం చనున్నారు. మార్చి 14 వరకు జనరల్ , 16 వరకు బ్రిడ్జి కోర్స పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ సంతకం అవసరం లేదని అధికారులు పేర్కొంటున్నారు. నిమిషం ఆలస్యమైతే అనుమతించరు... నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి మిగతా 2లో..

# వామ్మో... చెన్నారావుపేట పోలీస్ స్టేషనా...!

### ఇక్కడికి రావాలంటే జంకుతున్న ఎస్ఐలు

### బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన బాధ్యతలు చేపట్టని వైనం

### ఎస్ఐ రాక కోసం ఎదురుచూస్తున్న మండల ప్రజలు

2 లో



### వీగిన అవిశ్వాస తీర్మానం

### అవిశ్వాస పరీక్షకు హాజరు గాని సహకార సంఘం డైరెక్టర్లు

### ప్రకటించిన జిల్లా సహకార సంఘం అధికారి వెంకటేశ్వర్లు

# నెల్లికుదురు కాంగ్రెస్‌కు బిగ్ షాక్




నెల్లికుదురు, ఫిబ్రవరి27మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు మాసాలు పూర్తయిన నేపథ్యంలో నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది, నెల్లికుదురు సహకార సంఘం( పీఏసిఎస్) చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గుగులోతు టాన్సింగ్ లపై ఈనెల 8న 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ఇవ్వగా మంగళవారం నెల్లికుదురు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఉదయం 11 గంటలకు అవిశ్వాస ఎన్నికకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు.నెల్లికుదురు సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు గాను ఒక్కరు కూడా అవిశ్వాస పరీక్షకు మిగతా 2లో..

# బెస్టాప్ లక్

మొదటి పేజీ తరువాయి..

అనుమతించరు. నిర్ణీత సమయానికి అర గంట ముందు చేరుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయం . ఉదయం 8.30 గంటలకే చేరుకోవాలి. ముందుగానే పరీక్ష కేంద్రానికి రావడం వల్ల ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయడానికి వీలుంటుంది. గతంలో కొంత మంది విద్యార్థులు నిర్ణీత సమయానికి రాకుండా ఇంటి ముఖం పట్టిన సందర్భాలున్నాయి. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

### 77వేల 964 మంది విద్యార్థులు

ఉమ్మడి వరంగల్ నుంచి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపిపరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం 77,964 మంది. కాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం 134 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం 38,780 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 39,184 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నెల్లికుదురు కాంగ్రెస్‌కు బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి..



హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయిందని జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇదిలా ఉండగా అవిశ్వాసం సిద్ధమైన మెజార్టీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఉన్నా కూడా హాజరు కాకపోవడం, చైర్మన్ వైస్ చైర్మన్ లు అవిశ్వాసం నెగ్గేందుకు సమావేశానికి మెజార్టీ డైరెక్టర్ల ను హాజరుకాకుండా జాగ్రత్తలు పడి క్యాంప్ నిర్వహించారు. ఏదేమైనాప్పటికీ తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసా పరీక్షకు సిద్ధమై బలహీనంగా హాజరు కాకపోవడం పట్ల కాంగ్రెస్ కు షాక్ తగిలిందని మండల వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు తోపాటు తన అధికారులు శ్రీనివాస్ బాబు శ్రీనివాస్ స్థానిక సహకార సంఘం అధికారి బంధరపు యాదగిరి తో పాటు తదితరులు ఉన్నారు.

# వామ్మో... చెన్నారావుపేట పోలీస్ స్టేషనా...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు రావాలంటే ఎస్ఐలు జంకుతున్నట్లు తెలుస్తుంది. చెన్నారావుపేట మండలానికి సమస్యాత్మక మండలంగా మొదటి నుండి పేరుంది. అందులో చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వర్తించాలంటే వామ్మో... చెన్నారావుపేట పోలీస్ స్టేషనా...! అసలే సమస్యాత్మక మండలం అక్కడి పోలీస్ స్టేషన్ కు వెళ్లి విధులు నిర్వర్తించాలంటే మేము వెళ్లలేము బాబోయ్... అంటూ ఎస్ఐలు పోలీసు ఉన్నతాధికారులకు మొర పెట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. గత రెండు సంవత్సరాల పాటు చెన్నారావుపేట ఎస్ఐగా విధులు నిర్వర్తించిన తోట మహేందర్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో అంతేకాక మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చుల పేరుతో అప్పటి సిఐ హత్తిరాంతో కలిసి మండలంలో ఉన్న రైస్ మిల్లర్ల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి.ఈ నేపథ్యంలో డిసెంబర్ 13న మహేందర్ ను వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా విఆర్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తోట మహేందర్ ను బదిలీ చేసినందుకు గాను మండల ప్రజలు పోలీస్ స్టేషన్ సమీపంలో చెన్నారావుపేట– నెక్కొండ ప్రధాన రహదారి పై బాణాసంచా కాల్చి సంబరాలను సైతం చేపట్టారు. బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించిన సంఘటన పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే క్రమంలో చెన్నారావుపేట ఎస్ఐగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్ఎస్ఐ నుండి సివిల్ విభాగానికి కన్వర్షన్ అయిన పస్తం శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్ఐగా డిసెంబర్ 14న బాధ్యతలు తీసుకున్నారు. మళ్లీ నెల రోజులు గడిచాక అంటే జనవరి 18న ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాస్ ను హనుమకొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ హనుమకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రామారావును చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.కాని శ్రీనివాస్ ను నెల రోజులకే బదిలీ చేయడంతో అసలు ఎందుకు బదిలీ చేశారనేది ఇప్పటివరకు ఎవరికి అర్థం కావడం లేదు. కాని శ్రీనివాస్ కూడా బియ్యం, మొరం దందాలు చేపడుతున్న వారి వద్ద, ఫిర్యాదు దారుల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద అప్పటి సిఐ హత్తిరాంతో కలిసి పోయే ముందు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుని వెళ్లినట్లు మండలంలో జోరుగా ప్రచారం కొనసాగుతుంది. ఇదిలా ఉండగా చెన్నారావుపేట ఎస్ఐగా రామారావు బాధ్యతలు తీసుకోకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ ఫిబ్రవరి13 వరకు కూడా ఇక్కడే విధులను నిర్వర్తించి అదే రోజు రాత్రి చెన్నారావుపేట ఏఎస్ఐగా పనిచేస్తున్న లక్ష్మణమూర్తికి బాధ్యతలను అప్పగించి హనుమకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐగా బాధ్యతలను తీసుకున్నారు. కాని 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు చెన్నారావుపేట ఎస్ఐగా ఎవరు బాధ్యతలను చేపట్టలేదు. చెన్నారావుపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టాల్సిన రామారావు కూడా నేను చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లనని చెన్నారావుపేట సమస్యాత్మక మండలమని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝాను ప్రత్యేకంగా కలిసి విఆర్ కు వెళ్లినట్లు తెలుస్తుంది. అదేవిధంగా జనగామలో ఎస్ఐగా పనిచేస్తున్న అరుణ్ కుమార్ తో పాటు ఒకరిద్దరి పేర్లు పరిశీలనలో ఉండగా వారు కూడా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు వెళ్ళమని చెబుతున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ లేకపోవడంతో వివిధ పనుల రిత్యా పోలీస్ స్టేషన్ కు వచ్చేవారు, ఫిర్యాదు దారులు, బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐని నియమించి ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కారమయ్యే విధంగా చూడాలని గ్రామాల్లోని ప్రజలు, ఫిర్యాదారులు, బాధితులు, పలువురు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమ శిక్షణ కలిగి ఉండాలి

**ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభిం చారు. పాఠశాల నుంచి అదాలత్ కూడలి నుంచి హంటర్ రోడ్డు మీదుగా పాఠశాల వరకు విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆన్లైన్ లావాదేవిలపైన తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు పొదుపును అల వాటు




చేసుకోవాలని చెప్పారు. ఆర్థిక అక్షరాస్యత అంశంపై మంచి కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమం లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్బిఐ రిజినల్ మేనేజర్ రఘునాథ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. హరిప్రసాద్, బీసి వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఒక నిమిషం ఆలస్యమైనా

# పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు

**విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే**

**పరీక్ష కేంద్రంలో హాజరు కావాలి**

**ఉదయం 9 గంటల నుండి పరీక్షలు ప్రారంభం**

**చీఫ్ సూపరింటెంట్ గాదేగోని సుమన్**



గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య ): విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటల కు ఒక నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రం లోనికి అనుమతి లేదని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం చీఫ్ సూప రింటెంట్ గాదెగొని సుమన్ అన్నారు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానుం డడంతో ఈ సందర్భంగా కళాశాల పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిడెంటెంట్ సుమన్ విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలకు ఏ ర్పాట్లు పూర్తి అయ్యాయని గూడూరు మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రం ప్రభుత్వ కళాశాలకు దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల కళాశాల,




మండలంలోని జ్యోతి పూలే కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి చెందిన 228 మంది విద్యార్థులు ద్వితీయ చదువుతున్న187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని విద్యార్థులు పరీక్ష కేంద్రం లోనికి ఉదయం 8:30 వరకు తప్పక హాజరుకావాలని ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు పరీక్షలు నిర్వహించబడునని పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లు బుక్ స్టాల్ లు మూసివేయాలని మాస్ కా పింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని విద్యార్థులు పరీక్షలకు కావాల్సిన హాల్ టికెట్ పెన్ను ప్యాడ్ తప్పక తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు.



## ప్రజలకు పొదుపుపై అవగాహన కలిగి ఉండాలి

**అదనపు కలెక్టర్ డేవిడ్**




మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆవరణ నందు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వాక్ తాన్ కార్యక్రమానికి నిర్వహించారు ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రజలందరూ తప్పకుండా లావాదేవీల మధ్య అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ బ్యాంకులలో డబ్బులను ఉంచుకోవాలని అప్పుడప్పుడు ఒకరి నుంచి మరొకరికి లావాదేవీలు ఎంత చేస్తూ ఉంటే అంత విలువ పెరుగుతుందని బయటి ఫైనాన్స్ మరియు ఇన్సూరెన్స్ ప్రైవేట్ కంపెనీలలో లావాదేవీలు చేసిన లోన్లు ఇస్తామని చెప్పి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని అదే బ్యాంకులలో పొదుపుపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటే ప్రజలు లోన్స్ కి అర్హులు అవుతారని లావాదేవీలు మరియు లోన్స్ మధ్య ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ కు మరియు బ్యాంక్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాటిస్తే తప్పని పార్టీ కాంగ్రెస్సే



పర్వతగిరి (ఫిబ్రవరి 27) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అవుతున్న గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాలు ఎంతో సంతోషకరమైన కార్యక్రమాలను ఆయన అన్నారు మాటిస్తే తప్పని పార్టీ అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలు కాలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటిస్తే తప్పదని ఎన్నికల్లో సమయం వచ్చిన హామీలన్నీ అమలు చేసే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు ఇది ప్రజల ప్రభుత్వం ఇది ప్రజల పాలన బడుగు బలహీన వర్గాల పాలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అదే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు సీనియర్ నాయకులు రాఘవులు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్ వాణిజ్య సెల్ మండల అధ్యక్షులు దారం పూర్ణచందర్ సీనియర్ నాయకులు మాధవరావు గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల వీరస్వామి జంగా సాంబయ్య మార్ కొండయ్య సతీష్ రావు చింతకుంట్ల మల్లికార్జున్ ఎస్టీ సెల్ భాస్కర్ నాయక్ బోట్ల వెంకటేశ్వర్లు కనకరాజు సాయి కృష్ణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

**నేడు జరగబోయే విజయ సంకల్ప యాత్రను**

## విజయవంతం చేయాలి

**గూడూరు మండల ప్రజలకు విజ్ఞప్తి**

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన మల్లేష్**



గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్( సూర్య): మహబూ బాబాద్ పార్లమెంటరీ పరిధిలో నేడు జరుగు తున్న విజయ సంక ల్ప యాత్రను విజయ వంతం చేయాలని బిజెపి మండల ప్రధా న కార్యదర్శి గుండెబో యిన మల్లేశం అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ హిందువుల చిరకాల కోరిక అయిన అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తి చేసి హిందువుల కల సాకారం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మూడోసారి మద్దతు ఇవ్వాలని మండల ప్రజలను కోరారు పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిరుపొరని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గారంటీలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశాకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడగాలని డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వంలో ట్రిపుల్ తలాఖ రద్దు ఆర్టికల్ 370 రద్దు హిందువుల ఆరాధ్య దైవమైన రామాలయం నిర్మాణం అయోధ్యలో దేశాన్ని ప్రపంచంలోనే ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేయడం ఇవన్నీ మోడీ ప్రభుత్వానికే సాధ్యమని కాబట్టి మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు.

## జిల్లా యూత్ కార్యదర్శిగా తమ్మిశెట్టి

**హర్షం వ్యక్తం చేసిన బయ్యారం మండల కాంగ్రెస్ శ్రేణులు**



బయ్యారం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ జిల్లా కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు భరత్ చంద్రా రెడ్డి, మరియు కాం గ్రెస్ పార్టీ జిల్లా యూ త్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి, ఆధ్వ ర్యంలో బయ్యారం మండలం జగ్గు తండ గ్రామపం చాయతీ వాసి తమ్మిశెట్టి వెంకటపతికి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అప్ప రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీ విస్మరించదని వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని వారన్నారు. అంతేకాకుం డా కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి బలమైన పార్టీగా చేకూరుం చడంలో యువత పాత్ర ఎంతగానో ఉంటుంది అలాంటి యువతను అన్ని రకాలుగా ప్రోత్సహించి కాంగ్రెస్ పార్టీని బలమైన కేడర్గు పార్టీగా తీర్చిదిద్దాలని వారు అన్నారు.. అనంతరం. కార్యద ర్శిగా ఎన్నికైన వెంకటపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు మరియు యూత్ అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి నన్ను యూత్ కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషదాయకమైన విషయమ ని వారన్నారు. నాపై పెట్టిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలానికి మరియు పార్టీకి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తా నని వారన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్, మాజీ టీపీసీసీ నాయకులు బయ్యారం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములకూరి వీరారెడ్డి, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీని వాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, జూలకంటి సీతారామ్ రెడ్డి, గాడుదుల కేతమల్లు, కసనబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల రేట్లు పెంపు



మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కిరాణా వర్తక సంఘం మరియు స్టీల్ షాప్ యాజమాన్యంతో చర్చించి హమాలి కార్మికుల రేట్లు పెంచారు. ఏఐటీయూసీఅనుబంధ పట్టణ సిటీ లారీ ట్రాన్స్పోర్ట్ హమాలి కార్మికుల రేట్లు అగ్రిమెంటు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి చర్చలు జరిపి పెంచుకోవడం జరుగుతుంది చర్చలలో భాగంగా కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు కేశవ్ జనార్దన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వర్తక సంఘంలో మంగళవారం యాజమాన్యం మరియు కార్మికులు కలిసి చర్చలు జరిపి 2024- 25 కు సంబంధించిన రెండు సంవత్సరాల హమాలి కార్మికుల రేట్లను పెంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ్లె బద్రీనాథ్, కర్లపాటి నారాయణమూర్తి, ఎస్వి నాగేశ్వరరావు, పడిగల వెంకన్న, శ్రీరంగం నరసింహారావు, కర్లపాటి రమేష్, నాళ్ల నరేష్, నవీన్. ఆకుల నరేష్,రేషపల్లి నవీన్, గుగులోతు రాము, చిత్తారి చిన్న లింగయ్య, బాలాజీ, పెద్ద లింగన్న, బాలాజీ, రమేష్, శ్రీను, రవి, కర్ణ, కిషోర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంట మహేశ్వరుని విగ్రహ ప్రతిష్ట ఖరారు



పర్వతగిరి (ఫిబ్రవరి 27) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర సురమాంబ సమిత ఎల్లమ్మ మైసమ్మ విగ్రహ ప్రతిష్ట సుముహూర్తాన్ని ఈరోజు పర్వతగిరి కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు తీగల వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఖరారు చేశారు. ఏప్రిల్ 15వ తేదీన మాలాధారణ, పటం కథ. 16వ తేదీన రెండవ కథ, 17వ తేదీన సురమాంబ కథ, 18వ తేదీన గ్రామదేవతల తోరణాలు, 19వ తేదీన దేవతల ఊరేగింపు, 20వ తేదీన హోమం, 21వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన, 22వ తేదీన బోనాలు, 23వ తేదీన బలిదానం కార్యక్రమాలు ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమానికి గౌడ సంఘంలో ప్రతి సభ్యుడు కుటుంబ సమేతంగా కార్యక్రమానికి విచ్చేసి దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు జనార్ధన్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు పుల్లూరు సారయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగు కుమారస్వామి గౌడ్, దోనికని దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చీకటి యాకయ్య గౌడ్, సభ్యులు ముంజ శ్రావణ్ గౌడ్, జనగం శ్రీనివాస్ గౌడ్, పంజల మహేష్ గౌడ్, బత్తిని రాజు గౌడ్, పెద్ద గౌడ్ రాజు గౌడ్, సరకొల్లు గౌడ్ దొనికేని కొమురయ్య గౌడ్,రాజు గౌడ్, మహేష్ గౌడ్,రాజేష్ గౌడ్, కక్కర్ల హైలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీ చేసిన సిపి అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా ఆత్మకూరు పోలీస్ సబ్ ఇన్స్ స్పెక్టర్ జి ప్రసాద్పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను సస్పెన్షన్ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండలం అగ్రం పాడు గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు కొందరు జై తెలంగాణ నినాదాలు చేసినందుకు పోలీసులు తప్పుడు కేసులు బనాయించి ఆత్మకూరు, దామెర మండలాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్త లను అదుపులోకి తీసు కొని చితక బాది అక్రమ కేసులు బనాయించారని వారి పై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటన పై సిపి అంబర్ కిషోర్ ఝా విచారణ కు ఆదేశిం చారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ ను విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.



## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్‌కు అవసరమైన మెటీరియల్లు పంపిణీ చేసిన డాక్టర్ కడియం కావ్య

ధర్మసాగర్ ఫిబ్రవరి 27( సూర్య న్యూస్): పరీక్షార్థులైన విద్యార్థులకు లభించే విద్యావిషయక ప్రోత్సాహాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కడియం ఫౌండేషన్ ఛెయిర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధర్మసాగర్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నిట్ వరంగల్ ఆలమ్నీ అసోసియేషన్, కడియం ఫౌండేషన్ నుండి సంయుక్తంగా ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేసింది. ఈ సందర్భంగా విద్యార్థి భవిష్యత్ కు ప్రేరణగా నిలుస్తున్న కిట్స్ పంపిణీ ప్రక్రియను ఎంచుకోవడం ద్వారా నిట్ ఆలమ్నీ తన దిశానిర్దేశన స్ఫూర్తిని చాటుకుందని డాక్టర్ కావ్య ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలవిద్యార్థులు తమ సమకాలికులైన ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడడానికి కసరత్తు చేయాల్సి వస్తుందని,దీనికి వారు విద్యా సంబంధిత శ్రమ పడాల్సి వస్తుందని డాక్టర్ కడియం కావ్య అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారు పరీక్షలో పోటీతత్వాన్ని పెంచుకునే అవకాశం కలిగిందన్నారు.ఎగ్జామ్ కిట్ లో ఆల్ ఇన్ వన్ నోట్స్,ఎగ్జామ్ ప్యాడ్స్,స్టేషనరీ అవసరాలతో పాటు 150 మంది విద్యార్థులకు పండ్ల పంపిణీ కూడా చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్,ఆలమ్నీ పక్షాన చంద్రగిరి శ్రీనివాస్,రవి పులి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



బయ్యారం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. బయ్యారం మండలం లో ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ మాట్లాడుతూ.కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం లెక్క విద్యార్థులకు నష్టం కలక్కుండా పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి అవగతవకాలు జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రాలలో ఉన్న పరీక్ష కేంద్రాలో కలెక్టర్, మండల కేంద్రాల్లో ఎమ్మార్వో ఎంఈఓ పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మరియు వివిధ గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో డాక్టర్ల పర్యవేక్షణకు ఉండాలని, అదేవిధంగా ఒక్క నిమిషం ఆలస్యంగా నిబంధన ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎండలు తీవ్రత ఉండటం వల్ల పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ప్రవీణ్, శివ, ప్రసాద్, అరవింద్, కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మార్చి 3 నుండి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీలకు, వైద్య సిబ్బందికి, బూత్ లెవెల్ వాక్సినేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్చి 3 రోజు ఆదివారం కేటాయించిన బూత్ లో అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పని సరిగా వాక్సిన్ వేయించాలని తెలిపారు. మార్చి 4, 5 వ తేదీల్లో తప్పనిసరి గృహ సందర్శన చేసి మిగిలిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. సందర్భంగా మార్చి 3న ఆదివారం మండలంలోని 34 గ్రామాలలో 36 బూత్ లలో అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా వాక్సిన్ వేయించాలని తెలిపారు. మండలంలో 0 - 5 సంవత్సరాల పిల్లలు 2వేల 123 మంది ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయటానికి అన్ని శాఖల అధికారులు మండల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 3 తరువాత 4 , 5 తేదీలలో తప్పనిసరి గృహ సందర్శన చేసి మిగిలిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



నర్సింహులపేట ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 35 కళ్యాణ లక్ష్మి, ఒకటి షాది ముబారక్ చెక్కులను వివిధ గ్రామాలలో వివాహం చేసుకున్న ఆడపిల్ల తల్లులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ఆడపిల్లను కన్న పేదింటి తల్లిదండ్రులకు ఒక గొప్ప వరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మితో పాటు ఒక తులం బంగారం ఇచ్చేటందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరతులు చేస్తుందని అతి తొందరలోనే అమలు చేస్తామని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీని ప్రజలకు అందించడమే ముఖ్య లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని ఎవ్వరు అధైర్యపడవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ నాగరాజు,ఎంపీడీవో ఎంపీవో, వైస్ ఎంపీపీ దేవేందర్, ఎంపీటీసీ జినుకల అనురాధ, ఆర్ ఐ సైదులు, ఏఈఓ రామకృష్ణ, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలపై సిబ్బందికి అవగాహన



కాటారం, ఫిబ్రవరి 27, మేజర్ సూర్య న్యూస్: నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలపై డివో, ఇన్విజిలేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డివో, ఇన్విజిలేటర్లకు పరీక్షల విధివిధానాలపై కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ అవగాహనపరిచారు.ఫిబ్రవరి 28 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఉదయం 9 గంటల లోపు హాజరుకావాలని సూచించారు. ,నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రం చేరుకొని పరీక్షలు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ కోరారు

# రైతులు పంటరుణాలు రెన్యువల్ చేసుకోవాలి

### రుణాల రెన్యువల్స్ వల్ల

### రైతు రుణమాఫీకి ఎలాంటి ఇబ్బంది కాదు

### పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూర్ ఫిబ్రవరి 27, (సూర్య న్యూస్):రైతులు సత్వరమే రుణాలు రెన్యువల్స్ చేసుకోవాలని దీంతో రైతు రుణమాఫీకి ఇలాంటి ఇబ్బందులు ఉండవని పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్ డిసిసి బ్యాంకులో, బ్యాంకు పరిధిలోని సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆత్మకూర్ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు రుణాలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా 2 లక్షల పైగా ఉన్న రైతులు వడ్డీలు చెల్లించి రుణమాఫీకి అర్హులు అయ్యే అవకాశం ఉందని , రైతులు సత్వరమే చెల్లించి తమ రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. అధ్యక్షులు, కార్యదర్శులు రైతుల వద్ద నుండి వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ హరిత, బ్యాంక్



మేనేజర్ శ్వేత, సూపర్ వైజర్ రాజేష్, శాయంపేట చైర్మన్ కే శరత్ బాబు, సంఘం కార్యదర్శులు ఓం ప్రకాష్, రాజమోహన్, లక్ష్మయ్య, శ్రీనివాస్, సంఘాల యొక్క సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వేయాలి



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ హాయంలో ఎంపిక చేయబడిన రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే అకౌంట్లో డబ్బులు జమ చేయాలని దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు కోగిల మహేష్ అన్నారు. మంగళవారం బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలోపు దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల్లో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులందరం పోటీ చేస్తామని అన్నారు. కన్వీనర్ చిట్టమల్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అయినా లబ్ధిదారులకు బ్యాంక్ అకౌంట్లో దళిత బంధు డబ్బులు జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాం అయినా పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల లోపు లబ్ధిదారులకు అకౌంట్లో డబ్బులు వేయకపోతే ప్రతి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మడికొండ రమేష్, దుర్గం రాజేష్, దర్శనాల సంజీవ, జానపట్ల సంపత్, దణేష్, ప్రశాంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ ఛైర్మన్ నియామకంపై

# ఐజేయూ మండల కమిటీ హర్షం



కొత్తగూడ, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ ( సూర్య): తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీని వాస్ రెడ్డి నియామకంపై కొత్తగూడ మండల ఐజేయూ అద్యక్షులు ఎస్ .కె .సల్మాన్ పాషా హర్షం వ్యక్తం చేశారు .మంగళవారం నాడు ఐజేయూ అధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చెయడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ )కొత్తగూడ మండల అద్యక్షులు ఎస్ .కె .సల్మాన్ పాషా మాట్లడుతూ.. ఐజేయూ జాతీయ సంఘం జర్నలిస్టుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారం చేస్తుందని పేర్కొన్నారు. ఐజేయూ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శ్రీనివాస్ రెడ్డికి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. జర్నలిస్టుల, హక్కులు ,సంక్షేమం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన వ్యక్తికి మీడియా అకాడమీ చైర్మన్ పదవి ఇవ్వడంతో సంపూర్ణ న్యాయం జరుగుతుందని, 1996లో ప్రెస్ అకాడమీ ఏర్పడగా మొదటి చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన ఆయన మరో మారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు అని,జర్నలిస్టుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తికి మీడియా అకాడమీ చైర్మన్ రావడం శుభ సూచికం అన్నారు. కె శ్రీనివాస రెడ్డి హయాంలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలంగాణ జర్నలిస్టులు పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు,పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం జర్నలిస్టుల స్థితిగతులు మారతాయని ఆకాం క్షించిన జర్నలిస్టులకు అనుకున్న మేర న్యాయం జరగలేదన్నారు.. కాంగ్రెస్ ప్రభు త్వంలో రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించబడిన శ్రీనివాస్ రెడ్డి సైతం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు రాబోయే రోజుల్లో అంతా మంచి జరుగుతుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో ఐజేయూ మండల ప్రదాన కార్యదర్శి చాపల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు నాంపెల్లి రాజుకుమార్ ,గోగు విజయ్ కుమార్ , దేసు వెంకటెశ్వర్లు ,ప్రచార కార్యదర్శి తీగల ప్రేం సాగర్ ,గంగిశెట్టి రాకేశ్ వర్మ ,ఉభాన్ని శ్రీహరి , కోశాదికారి బైరబోయిన అశోక్ ,ముఖ్య సలహాదారులు జంగల వినయ్ కుమార్ ,పాలడుగు శ్రీదర్ ,ఆజ్మీర్ ,పరశురాములు ,బొజ్జ సునిల్ ,రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో విజయంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: త్వరలో ప్రారంభంకానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రేట్ లోని మినీ కాన్షరెన్స్ హాల్‌లో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ప్రారంభం పై సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్ఐఎల్పి కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో వయోజన విద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ తుమ్మ రమేష్ రెడ్డి, డిఈఓ డాక్టర్ అబ్దుల్ హై, జడ్పి సిఈఓ విద్యాలత, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, డిపిఓ లక్ష్మీ రమాకాంత్ , సంక్షేమ అధికారులు రామ్ రెడ్డి , నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఎన్ఆర్ఐ భావన

### రాగి జావ గ్లాసులు పంపిణీ




పరకాల (నడికూడ) , ఫిబ్రవరి 27, సూర్య న్యూస్ : విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎన్ఆర్ఐ భావన అన్నారు. మంగళవారం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు త్రాగడానికి రాగా జావ స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. అమెరికాలో డాటా సైంటిస్ట్‌గా పని చేస్తున్న తాడూరి మిథున్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 84 మంది విద్యార్థులకు రాగా జావా స్టీల్ గ్లాసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి లు మిథున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యా వాలంటరీ జ్యోతి , ఐ ఆర్పి రమేష్, అంగన్ వాడీ టీచర్ సంధ్య, భీముడు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు ఎక్కువ రోజులు ఉండవ

## తెలంగాణ హై కోర్టు తీర్పు సంతోషాన్నిచ్చింది

## నరిశెట్టి పున్నం చందర్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : తప్పుడు ఆరోపణలు ఎక్కువ రోజులు మనుగడలో ఉండవు అని ధర్మసాగర్ మండలం మలకపల్లి గ్రామవాసి నరిశెట్టి పున్నం చందర్ అన్నారు. మంగళవారం హన్మకొండ లోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పున్నం చందర్ మాట్లాడుతూ గతంలో తన పైన కొందరు వ్యక్తులు కావాలని మోసపూరిత ఆరోపణలు చేసి కేసులు పెట్టారు కానీ అవన్నీ అబద్ధమని తెలంగాణ హైకోర్టు ఫిబ్రవరి 26న కేసులను కొట్టేసిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తప్పుడు ఆరోపణలు ఎక్కువ రోజులు ఉండవని తనకు న్యాయ స్థానం మీద నమ్మకం ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శన



పరకాల(నడికూడ) , ఫిబ్రవరి 27, సూర్య న్యూస్: నడికూడ మండల కేంద్రంలో రైతులకు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శ నను ఇస్తున్నామని ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థినీలు తెలిపారు. వారు మాట్లాడుతూ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అంటే వేప ఆకుసారం, కొబ్బరి , వెన్న పాలు, కొత్తి మీర గింజల సారం, వెల్లుల్లి , మిరప సారం, బొప్పాయి ఆకు సారం మొదలైన తెగులు నియంత్రణ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయన్నారు. వేప సహజ క్రిమి సంహారక గుణాన్ని కలిగి ఉంటుందని కొబ్బరి, వెన్న పాలు, మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే సైటోకినిన్ హార్మన్ల ను ప్రేరేపిస్తుందని కొత్తి మీర గింజల సారం క్రిమి సంహారక గుణాన్ని కలిగి ఉంటుందన్నారు. బొప్పాయి ఆకు సారం తెగుళ్లను తరమి కొట్టే నాణ్యత కోసం ఉపయోగిస్తారని ఈ పద్ధతులు సహజమైన పర్యావరణ అనుకూలమైన స్థిరమైనవని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ విద్యార్థినీలు శ్రీలత, భవానీ , శరణ్య, గాయ త్రి, జోష్న, సింధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మహాదేవపూర్. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఎస్ కే, హోలీ, ఎస్ కే సలీమ్ తల్లిగారు ఇటీవల మృతి చెందగా 11వరోజు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు బియ్యం బస్తాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వేమునూరి రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, దునే సమ్మయ్య, పర్శవేణి నగేష్ యాదవ్, రత్న ప్రభాకర్ రెడ్డి, వెన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, అత్తిని మొండన్న, పానేం రాజబాబు, అనసూరి వెంకన్న, నాగునూరి స్వామి, అనుదీప్, బెల్లంపల్లి కరుణాకర్. బోగే దేవేందర్, యూత్ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

### ఆర్థిక సాయం అందించిన డాక్టర్ పెసరు



ఆత్మకూరు ఫిబ్రవరి 27, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి అక్క మాచర్ల లలిత ఇటీవల మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మంగళవారం మాచర్ల లలిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బలవంతుల రాజు ,మండల కార్యదర్శి బయ్యు పైడి ,భయ్యా రమరాజు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు మన్నెం రాజిరెడ్డి, మాచర్ల తిరుపతి.స్వామి. ఓం ప్రకాష్ సాంబయ్య పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్ప యాత్రను

# విజయవంతం చేయండి




పరకాల , ఫిబ్రవరి 27 , సూర్య న్యూస్: బిజెపి సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి , డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలో ని బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రపంచంలో భారతదేశం ఒక అగ్ర భాగాన నిలబడాలంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమని అన్నారు. విజయ సంకల్ప యాత్ర భద్రాది కొత్తగూడెం రామాలయం నుండి వరంగల్ భద్రకాళి టెంపుల్ వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పరకాల పట్టణంలో ఈనెల 29 సాయంత్రం కార్నర్ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో జరుగుతుందని దీనిలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవట్లేదని తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ సభ్యులను గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో రామరాజ్య స్థాపనకు మోడీ తోనే సాధ్యమైతుందని అన్నారు.

**ఎంపీ ఎన్నికల్లో ఏ పార్టీతో బిజెపికి పోత్తులు లేవు**

**రామ రాజ్యం స్థాపనకు కృషి చేస్తున్న మోడీ**

**పరకాల నియోజకవర్గంలో బిజెపికి**

**అధిక మెజార్టీ కోసం కృషి చేద్దాం**

కాంగ్రెస్, బిఆర్ఎస్ కపట నాటకాలు ప్రజలకు తెలుసు అని అన్నారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఈసడించుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఎన్ని అప్పులు చేసిందో ప్రజలందరికి తెలుసు అని గుర్తు చేశారు. దేశ రక్షణకు బిజెపితోనే సాధ్యమైతుందని ప్రతి ఒక్క పౌరుడు బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు,దేవునూరి మేఘనాథ్ , మంద ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్,కుక్కల విజయ్,కౌన్సిలర్ కొలనుపాక బద్రయ్య, బేజ్జెంకి పూర్ణచారి,రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్,ఆకుల రాంబాబు దండు సురేష్,పాలకుర్తి తిరుపతి,దామ సతీష్ మార్త రాజబద్రయ్యా,సిరంగీ సతీష్ మారెడుగొండ బాస్కరా చారి,బండి రవి, కాసగాని మంతెన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మానం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కరోనా కష్టకాలంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అసాధారణ ధైర్యంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 178 రోజులపాటు తన బైక్ పై ప్రజా చైతన్య యాత్ర చేస్తూ సుమారు 18,600కిలోమీటర్లు ప్రయాణం చేసి 2860 చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో కరోనా వ్యాధిపై పనిచేసే రెసిస్టెన్స్ పవర్ ని పెంచే బూస్టార్ డోసు గా పనిచేస్తున్న అర్సనికల్బం అనే మందును ఉచితంగా సుమారు 8 లక్షల మందికి పంపిణీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇటీవల హోమియోపతి వైద్యుల సంఘం జాతీయ సదస్సులో డాక్టర్ అశోక్ కు జాతీయ అవార్డును ప్రధానంచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదునపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ వక్తలు డాక్టర్ అశోక్ హోమియోపతి వైద్యునిగా, సైకాలజిస్ట్ గా, సామాజికవేత్తగా, చైల్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ గా , శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర నాయకులుగా,



గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ గా , ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్ గా వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారిని వరలక్ష్మి, జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని జిసిడిఓ విజయ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ సహాయకులు రాజు, సూపర్వైజర్ వాహిని, సఖి సెంటర్ అధికారి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# పనుల పురోగతిపై
# సమగ్ర నివేదికలు అందచేయాలి



## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య,ప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా యంపిడిఓలను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాల్లో పంచాయతీరాజ్ అధికారులతో ఇంటిపన్నులు వసూళ్లు, పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఉపాధి హామి పథకం పనులు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై నివేదికలు అందచేయాలని చెప్పారు. మంజూరై ఇంకా చేపట్టని పనులను రద్దు చేయాలని చెప్పారు. అలాగే చేపట్టిన పనుల పురోగతి, చెల్లింపు చేసిన, చెల్లించాల్సిన బిల్లులపై కూడా నివేదికలు అందచేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా నిర్మించే అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కట్టడాలపై గ్రామస్థాయి నుండి నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అక్రమ కట్టడాలపై ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామ పంచాయతీలో జరిగిన అన్ని అంశాలపై ప్రతి సోమవారం పంచాయతీ కార్యదర్శులు, యంపిడిఓల ద్వారా నివేదికలు అందచేయాలని డిపిఓను ఆదేశించారు. ఉపాధిహామి పథకం పనులు గురించి ప్రస్తావిస్తూ వేసవిలో చేపట్టాల్సిన పనులపై ముందుస్తుగా నివేదికలు



సిద్ధం చేయాలని చెప్పారు. ఉపాదిహామి పథకం పనులపై ప్రతి వారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహణకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఏడు అంశాలపై తప్పక రిజిష్టర్లు నిర్వహించాలని చెప్పారు. ఇంటి పన్నులు వసూలు ప్రక్రియను నూరు శాతం సాధించాలని యంపిడిఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సిఈఓ విజయ లక్ష్మి, డిపిఓ నారాయణరావు అన్ని మండలాల యంపిడిఓలు, యంపిఓలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్, ఎస్పీల చేతులమీదుగా టీయూడబ్ల్యూ జే (ఐజేయు) డైరీ ఆవిష్కరణ



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: టీయూడబ్ల్యూజే ఐజేయు 2024 నూతన సంవత్సర డైరీని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల నూతనంగా భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ కు ఐజేయు సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్,సీనియర్ జర్నలిస్ట్ సమ్మయ్య గౌడ్,శనిగరం లక్ష్మన్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంబయ్య,చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్,రజినీకాంత్, సంతోష్,చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము,మల్లయ్య,రమేష్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.ఇంటి స్థలాలు కేటాయించాలని వినతి జిల్లాలో వివిధ పత్రికల్లో ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పది గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఐజేయూ నాయకులు కోరగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సానుకూలంగా స్పందించారని ఐజేయు నాయకులకు తెలిపారు.

## అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు ఎన్నిక పట్ల హర్షం



కాటారం ,ఫిబ్రవరి 27 , మేజర్ సూర్య న్యూస్:యాదవ కులానికి చెందిన మాదండి అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక పట్ల అఖిల భారత యాదవ సంఘం కాటారం మండల శాఖ మంగళవారం హర్షం వ్యక్తం చేసింది. అనిల్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటాలకు అఖిల భారత మహా యాదవ సంఘం ఆధ్వర్యంలో గారెపల్లి ప్రధాన కూడలిలో ఘనంగా పాలాభిషేకం చేశారు.అనంతరం ప్రధాన కూడలి రహదారిపై బాణ సంచాలు కాలుస్తూ స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రయ్య యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, గడ్డి మల్లేష్ యాదవ్, అబ్బినవేన ఐలయ్య యాదవ్, జిల్లెల్ల మల్లేశ్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, కొడారి చిన్న మల్లు యాదవ్, జక్కుల పెద్ద ఐల్లయ్య యాదవ్, రాజయ్య యాదవ్, చంద్రయ్య యాదవ్, మొగిలి లచ్చయ్య యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, మూడెత్తుల రాజ్ కుమార్ యాదవ్, దుంద్ర చిన్న ఓదెలు యాదవ్, జక్కుల రాజేందర్ యాదవ్, కట్ల ప్రతాప్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

## టాటా ఎక్స్ ఎన్ వాహనంలో తరలిస్తున్న 30 క్వింటల్లా నల్లబెల్లం, 2 క్వింటాల్ పట్టిక స్వాధీనం

### ముగ్గురి వ్యక్తుల పై కేసు నమోదు: ఎస్ఐ గంద్రాతి సతీష్



నర్సింహులపేట ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్. టాటా ఎక్స్ ఎన్ వాహనంలో తరలిస్తున్న 30 కింటాల నల్ల బెల్లం,రెండు కింటాల పట్టిక స్వాధీనం ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు ఎస్ఐ గంద్రతి సతీష్. ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో జయపురం రామన్నగూడెం క్రాస్ వద్ద దగ్గర పోలీస్ వారు వాహన తనిఖీ చేస్తుండగా టాటా ఎక్స్ ఎన్ వాహనంముందు నెంబర్ లేకుండా ఉండి పోలీస్ వారిని చూసి అట్టి వాహనం రోడ్డు ప్రక్కకు దూరం గా అపి,వాహనం తిప్పుకొని వెళ్ళడానికి ప్రయత్నం చేస్తుండగా పోలీస్ వారికి అనుమానం వచ్చి వాహనం అపి అట్టి వాహనం చెక్ చేయగా 60బస్తాలు 30 క్వింటాల్ నల్లబెల్లం, 2 క్వింటల్ పట్టిక కనిపించినది. అట్టి వాహనంలో దాసు తండాకి చెందిన గుగులోత్ వీరన్న సన్నాఫ్ సోమ్లా, గుగులోత్ హేమ సన్నాఫ్ సోమ్లా మరియు గుగులోత్ శ్రీను ల పై కేసు నమోదు చేయడమైనది. వీరిని ప్రశ్నించగా చిత్తూరు నుండి బెల్లం తీసుకొని వచ్చి తండా లలో అమ్ముతున్నట్లు చెప్పారు.వీరిపై కేసు నమోదు చేసి టాటా ఎక్స్ ఎన్ వాహనం జప్తు చేయడం జరిగింది. స్వాధీనం పరుచుకున్న బెల్లం, పట్టిక విలువ విలువ సుమారు (3,20000వేల రూపాయిలు ) ఉంటుందని ఎస్ఐ తెలిపారు.ఈ తనిఖీ లలో పిసి రమేష్, పిసి రవి, పిసి విజయ్ పి సి యాకయ్య, డ్రైవర్లు సురేష్, సుమంత్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్

నర్సింహులపేట ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 35 కళ్యాణ లక్ష్మి, ఒకటి షాది ముబారక్ చెక్కులను వివిధ గ్రామాలలో వివాహం చేసుకున్న ఆడపిల్ల తల్లులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ఆడపి ల్లను కన్న పేదింటి తల్లిదండ్రులకు ఒక వరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మితో పాటు ఒక తులం బంగారం ఇచ్చేటందుకు రేవంత్ రెడ్డి ప్రభు త్వం కసరతులు చేస్తుందని అది తొందరలోనే అమలు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సిహెచ్ నాగరాజు,ఎంపీడీవో ఎంపీవో, వైస్ ఎంపీపీ దేవేందర్, ఎంపీటీసీ జినుకల అనురాధ, ఆర్ ఐ సైదులు, ఏఈఓ రామ కృష్ణ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్‌ల పంపిణీ

### ముఖ్యఅతిథిగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద బంగారు వజ్రాభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం హనుమకొండ వడ్డేపల్లి లోని పింగిలి కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉంటే అనేక అవకాశాలు వాటి అంతటావే మన వద్దకు వస్తాయని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్స్, ఇంజనీర్స్ లాంటి ప్రొఫెషనల్ గా ఎదగాలని ఆకాంక్షించారు. మలబార్ గోల్ అండ్ డైమండ్స్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించడం అభినందనీయం అన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మలబార్ గోల్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా ఆధారంగా 470 మంది విద్యార్థినిలను గుర్తించి ఒక్కొక్కరికి ఆరువేల రూపాయల నుండి ఎనిమిది వేల రూపాయల వరకు మొత్తం 37 లక్షల 90




వేల రూపాయల స్కాలర్షిప్లు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డిఐఈఓ, వరంగల్ డిఐఈఓ మాధవరావు, పింగిలి కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, మలబార్ గోల్ అండ్ డైమండ్స్ తెలంగాణ హెడ్ షానిబ్, స్టోర్ హెడ్ అజీష్ అహ్మద్, మలబార్ గ్రూప్ మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకుచర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం హాల్లో మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యూ. ఎస్, పంచాయతి రాజ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలతో వేసవిలో మంచినీటి సరఫరాపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష మిశ్రా మాట్లాడుతూరానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజల త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, తహసిల్దార్ లు మండల ప్రత్యేక అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులను సమన్వయ పరచుకుంటూ సమావేశాలు ఏర్పాటు చేసి మండలాల వారిగా గ్రామాల్లో ఉన్న త్రాగునీటి సమస్యలను గుర్తించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న బోర్లు, హ్యాండ్ పంప్స్, పైప్ లైన్ లీకేజీలు, ఓ.హెచ్.ఎస్.ఆర్ నీటి ట్యాంకులు, గేట్ వాల్స్ లీకేజీలు, పైప్ లైన్ మరమ్మత్తులు, నూతన నల్లా కనెక్షన్లులకు కావలసిన అంచనాలను తయారుచేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గ్రామాల్లోని మంచినీరు సరఫరా కానీ గృహాలను గుర్తించి సరిపడా నీటి సరఫరా జరిగేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు .మంచినీటి ట్యాంకులు, బోర్ వెల్స్ ,హ్యాండ్ పంపులను వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు.గ్రామ పంచాయతీ నిధుల నుండి 30శాతం గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఖర్చు చేయాలని చెప్పారు. పంచాయితీ రాజ్, ఆర్



అండ్ బి, టి.ఎస్.ఎం.ఐ.డి.సిటి ఫైబర్, బి.యస్ ఎన్.ఎల్, గిరిజన సంక్షేమ శాఖల పర్యవేక్షణలో చేపట్టే పనుల వల్ల ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ పైపు లైన్లు ధ్వంసం అయ్యి నీటి సరఫరా నిలిచిపోతుందని ఇకనుండి ఎవరైనా రోడ్లకు ఇరువైపుల తవ్వకాలు జరిపేముందు తప్పకుండా ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో కావలసిన మౌలిక సదుపాయాల గురించిస్థానిక ఎంపిడివో, తహసిల్దార్, ఎంపీఓ మండల ప్రత్యేక అధికారులకు పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈ ఈ నిర్మల, డిఆర్డీఓ నరేష్, డిపిఓ నారాయణరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భద్రతను ఏర్పాటు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్ష లను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీ క్షల్లో ఎక్కడ కూడాఏ పొరపాటు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమస్యా త్మక పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భద్ర తను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యంత జాగ్రత్త వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, ఇతర అధికారుల కు సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో నియ మ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏసీజీఈ చలపతి రావు, వివి ధ మండలాల ఎంఈఓ లు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు రక్షణ సమితి మండల అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక



శాయంపేట, ఫిబ్రవరి 27, సూర్య న్యూస్: తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు ఆదేశాల మేరకు శాయంపేట మండల తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షునిగా హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన అసాల బాపూరావుని మండల ప్రధాన కార్యదర్శిగా గోవిందాపురం గ్రామానికి చెందిన ఐరబోయిన తిరుపతి ముదిరాజ్ ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. నియమకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావుకి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు చౌళ్ల రామారావు, సురావు బాపూరావు, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి




## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారం 2024లో భాగంగా కలెక్టరేట్ వద్ద 2 కే రన్ ను కలెక్టర్ ప్రారంభించారు.కలెక్టరేట్ కార్యాలయం నుండి 2 కే రన్ బండారుపల్లి గిరిజన భవన్ వరకు అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి మార్చి 2 వ తారీకు వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీ ఏం రాజ్ కుమార్, డిఆర్డిఓ శ్రీనివాస్ స్థానిక యువత బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 34 మందికి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామెల్, సిబ్బంది లింగమూర్తి, సురేందర్, పుష్పలత, ఆశా కార్యకర్తలు వసుమతి, మాధవి, అనిత, శ్రీలత పాల్గొన్నారు.

# తొర్రూర్ ప్రజలు స్వచ్ఛ గాలి పీల్చలేరా...!

## కోనో కార్పస్ మొక్కలు తొలగించేది ఎప్పుడో.?

## షాపుల ముందు బైక్ లతో ఇబ్బందులు

తొర్రూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణం వరంగల్, ఖమ్మం ,రహదారి మధ్యలో ఉన్నది .ఈ పట్టణానికి నిత్యం లారీలు,బస్సులు, టూవీలర్స్, ఆటోలలో నిత్యం 20 వేల నుండి 30 వేల మంది ప్రయాణికులు షాపింగ్ ల కోసం బ్యాంకుల ,కోసం బట్టల షాపింగ్, కోసం కాలేజీ ,స్కూల్, విద్యార్థులు మరియు వివిధ అవసరాల నిమిత్తం గోల్ లోన్ ల కోసం చుట్టుపక్కల ఉన్న వ్యక్తులకు కుటుంబాలకు కావలసిన అన్ని అవసరాలు తొర్రుర్ పట్టణంలో వారికి లభిస్తాయి. తొర్రూర్ డివైడర్ బస్టాండ్ నుండి వరంగల్ వైపు సుమారు ఒక కిలో మీటర్, తొర్రూర్ బస్టాండ్ ,ఖమ్మం వైపు దుబ్బ తండా వరకు అమ్మాపురం రోడ్డులో నితిన్ ఫౌండేషన్ వరకు వ్యాపించి ఉన్నది. పట్టణసుందరీ కరణ కోసం డివైడర్ మధ్యలో కోనా కార్పస్ మొక్కలను పెంచారు. కొనో కార్పస్ వల్ల వచ్చే ఆక్సిజన్ ప్రజలు పీల్చితే శ్వాస కోశ వ్యాధులు, అంటు రోగాలు వస్తాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పర్యావరణ శాఖ వారు కోనో కార్పస్ వల్ల వచ్చే గాలిని ప్రజలు పీల్చవద్దన్నారు. ఆ గాలి వల్ల ప్రజలకు శ్వాశ కోశ వ్యాధులు వస్తయని పర్యావరణ అధికారులు తెలిపారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కానీ, ఆర్ అండ్ బి శాఖ, ఫారెస్ట్ శాఖ అధికారులు, ఏ శాఖ వారైనా ఈ మొక్కలను తొలగించి ఆ స్థానంలో వేరే మొక్కలను వేసి తొర్రూర్ ప్రజలు స్వచ్ఛ మైనగాలిని పీల్చే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తొర్రూర్ పట్టణవాసులు కోరుతున్నారు.

## షాపుల ముందు బైక్ పెట్టాలంటే ఇబ్బందులు





రోడ్డుకు వాకింగ్ ప్లేస్ మధ్యలో చిన్న కాలువ ఉండడంతో షాపులకు వచ్చే టూ వీలర్స్ ప్రయాణికులు రోడ్డుమీద ఆపలేక దిగిన బండి పైకి ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్లలో షాపుల ముందట చిన్న పైపులు వేసుకొని దానిమీద స్లాబ్ వేసి వాళ్ళ షాపుల వరకు వినియోగదారులు వచ్చే విధంగా రక్షణ ఏర్పాటు చేసుకున్నారు.వాహన దారులకు ఇబ్బందులు కలగ కుండా అధికారులు చూడాలని పలువురు వాహన దారులు కోరుతున్నారు. అన్నారం రోడ్డులో గల కాలేజ్ షాపింగ్ కాంప్లెక్స్ షెటర్స్ వేసి వ్యాపారస్తులకు ఇస్తే రోడ్డు మీద మిషిన్లు కుట్టేవారికి వేసవి కాలంలో ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుం దన్నారు. పట్టణం లోని సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు, రాజకీయ నాయకులు పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.




# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

## గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎర్రయ్య



గూడూరు ఫిబ్రవరి 27మేజర్ న్యూస్ (సూర్య ): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎర్రయ్య అన్నారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించారు అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పరీక్షలు బాగా రాసి 10 /10 జిపిఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అధికారులు



గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్( సూర్య ): బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానుండడంతో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని మంగళవారం రోజున తాసిల్దార్ శ్వేత సిఐ బి రాజు ఎస్ఐ సిహెచ్ నగేష్ లు సందర్శించి కళాశాల పరిసరాలను పరిశీలించారు పరీక్షలు నిర్వహించే గదులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.

# హైకోర్టు ఏజీపీగా రాధా సందీప్తి రెడ్డి



వరంగల్ లీగల్ ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్ (సూర్య )హనుమకొండ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది కట్ట రాధా సందీప్తి రెడ్డి ని హైకోర్టు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది .ఈ పదవిలో ఈమె మూడేళ్ల సేవలందిస్తారు. కాకతీయ యూనివర్సిటీ నుండి లా పట్టా పొందిన సందీప్తి రెడ్డి న్యాయవాద సంఘంలో సభ్యురాలిగా నమోదు చేసుకొని హనుమకొండబార్ అసోసియేషన్‌లోన్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

### చీఫ్ సూపర్డెంట్ కక్కెర్ల రామ్మూర్తి



నెల్లికుదురు ఫిబ్రవరి 27మేజర్ న్యూస్(సూర్య): ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళా శాల ఎగ్జామ్స్ చీఫ్ సూప ర్డెంట్ కక్కెర్ల రామ్మూర్తి తెలిపారు. సోమవారం ఆ యన కళాశాలలో మాట్లాడు తూ.. మండల కేంద్రంలోని జూ నియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో స్థానిక కళాశాల విద్యార్థులతో పాటు నరసిం హుల పేట నెల్లికు దురు మోడల్ కళాశాల విద్యార్థు లు కూడా హాజరవుతారని తెలిపారు.28న ఇంటర్ మొదటి పరీక్షలకు 335 మంది విద్యార్థులు 29న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు గాను 312 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు ఇతర సదుపాయాలు విద్యార్థులకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. విద్యార్థులు ఒక గంట ముందు ఉదయం 8 గంటలకుపరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 9 నుండి 12 గంటలకు నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలన్నారు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు



కాటారం, ఫిబ్రవరి 27, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామంలో నీ తెలంగాణ క్రీడమైదానంలో మంగళవారం జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఎంపికే లక్ష్యంగా యువకులు శ్రమించి కబడ్డీ కూత కుశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జట్టుకు ఎంపిక చేస్తామని జిల్లా కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి జిల్లెల్ల ఓదెల యాదవ్ తెలిపారు. మార్చి 2 నుంచి 4 తేదీ వరకు నాగార్జునసాగర్ లో నిర్వహించే 70 వ రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, వైస్ ఎంపీపీ తిరుమల తిరుపతి, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కొరత రాకుండా చూడాలి



### అదనపు కలెక్టర్ డేవిడ్



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య): త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పంచాయతీ, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో అదనపు కలెక్టర్ వేసవిలో వచ్చే త్రాగునీటి కొరతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ వనరులను అందుబాటులో తెచ్చుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.తక్షణం జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలన్నారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. గతంలో గ్రామాలలో వినియోగించిన త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు.ప్రయివేటు మంచినీటి బావులను గుర్తించాలని త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.నీటిపారుదల అధికారులు సేద్యంకంటే త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు సాగునీరు వృధా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.మున్సిపాలిటీలు, పంచాయతీ లలో పైపులైన్లు లీకేజీలను గుర్తించి నీరు వృదాకాకుండా సత్వరమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, సి.పి.ఓ.సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్య పేటలో స్వయం పరిపాలన దినోత్సవం




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దిలీప్, డిఈఓగా నిఖిత, పిఈటిలుగా శ్రీకర్, కిట్టు, తెలుగు ఉపాధ్యాయులుగా పద్మావతి, ఫిజికల్ సైన్స్ శరణ్య, బయోలాజి స్వాతి, మ్యాథమెటిక్స్ అశ్విని, సరిత, అంజలి, ఇంగ్లీష్ విష్ణు, సోషల్ రాకేష్, హిందీ లక్ష్మణ్, గీత, అంజలి, సిద్ధార్థ, అటెండర్ గా అన్వేష్, తదితరులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, వినోద్, నరసింహస్వామి, రవీందర్, వెంకటరమణ, ఎస్ఎంసి చైర్మన్ జాటోతు యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.